క్లుప్తంగా

పోస్టాఫీస్‌లో జాతీయ జెండా విక్రయం

గిద్దలూరు రూరల్‌: హర్‌ ఘర్‌ తిరంగ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్టాఫీసులో జాతీయ జెండాలను విక్రయిస్తున్నట్లు పోస్టుమాస్టర్‌ రంగస్వామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు మార్కాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

మార్కాపురం: పట్టణంలోని 16వ వార్డు 10వ సచివాలయం పరిధిలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ వైఎస్సార్‌ సీపీ అధ్యక్షుడు, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ షేక్‌ ఇస్మాయిల్‌ గురువారం తెలిపారు. కోహినూర్‌ రెస్టారెంట్‌ నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.

నేడు కంటి వైద్య శిబిరం

కొమరోలు: స్థానిక గ్రామ సచివాలయంలో శుక్రవారం కంటి మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు ఇన్‌చార్జి తిప్పస్వామి తెలిపారు. నంద్యాల శాంతిరామ్‌ సూపర్‌ స్పెషాలిటీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల నిరసన

గిద్దలూరు రూరల్‌: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కడప లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచ్‌లు నిరసన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన నిధులు కేటాయించాలని కోరుతూ సమావేశంలో ఆందోళనకు దిగారు. నిధులు లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొంగలవీడు, ఎస్‌.బయనపల్లె గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసు నడపాలని కోరారు. ఎంపీడీఓ హేమలత, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, సర్పంచ్‌లు బండి శ్రీను, సమాధుల రాజ్యలక్ష్మి, కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఎన్నికకు ఎనిమిది నామినేషన్లు

ముండ్లమూరు: మండలంలో ఖాళీగా ఉన్న మూడు వార్డు మెంబర్ల ఎన్నికకు గురువారం ఎనిమిది మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల ఎన్నికల అధికారి హనుమంతరావు తెలిపారు. ముండ్లమూరులో 11వ వార్డుకు ఒకే ఒక నామినేషన్‌ గండి మరియమ్మ వేశారు. భీమవరంలో రెండు నామినేషన్‌లు, పసుపుగల్లులో ఐదు నామినేషన్‌లు వేశారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల అధికారులుగా ఎండీ ఫరూక్‌, ఎం.వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

కంభం: మండలంలో రెండు చోట్ల వార్డు మెంబర్ల ఉప ఎన్నికల నామినేషన్స్‌ గురువారంతో ముగియగా రెండు చోట్ల ఒక్కో నామినేషన్‌ దాఖలు కావడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎంపీడీఓ సయ్యద్‌ మస్తాన్‌ వలి తెలిపారు. ఔరంగబాద్‌ గ్రామ పంచాయతీలోని 5వ వార్డుకు కైరం కొండ సుజాత, పెద్దనల్ల కాల్వ పంచాయతీ పరిధిలోని 8వ వార్డులో బీఎం పుష్పకళలు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

దొనకొండ సర్పంచ్‌ ఎన్నికకు 4 నామినేషన్లు దాఖలు

అర్ధవీడు మండలం దొనకొండ పంచాయతీ సర్పంచ్‌ (ఎస్సీ మహిళ) ఉప ఎన్నికకు సంబంధించి గురువారం నామినేషన్ల గడువు ముగిసింది. శిరివెళ్ల దేవమ్మ, దార్ల సుజాత, శిరివెళ్ల ఎస్తేరురాణి, శిరివెళ్ల నాగలక్ష్మిలు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీఓ జగదీష్‌ తెలిపారు.

మూడు వార్డులు ఏకగ్రీవం

బేస్తవారిపేట: మండలంలో చెట్టిచర్ల, అక్కపల్లె, పెద్ద ఓబినేనిపల్లె పంచాయతీలకు సంబంధించిన మూడు వార్డులకు ఒక్కో నామినేషన్‌ వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.సాంబశివరావు తెలిపారు. చెట్టిచర్లకు చింతలపల్లి ఆదిలక్ష్మమ్మ, అక్కపల్లె పులిమద్ది రహీం, పెద్ద ఓబినేనిపల్లెలో వెంకట మల్లేశ్వరి నామినేషన్‌ వేయడంతో ఆ మూడు వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

కొండాయపాలెం వార్డుకు మూడు నామినేషన్లు

పొదిలి రూరల్‌: మండలంలోని కొండాయపాలెం పంచాయతీలోని 3వ వార్డుకు చివరి రోజు గురువారం మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్‌ అధికారి పిల్లి రమణారెడ్డి తెలిపారు. ఈ నెల 11న స్క్రూటినీ, 14న విత్‌డ్రా అనంతరం 19న ఎన్నిక నిర్వహించనున్నట్లు చెప్పారు.

గడువు ముగిసిన మందులు విక్రయిస్తే చర్యలు

తాళ్లూరు (ముండ్లమూరు): వ్యాపారులు రైతులకు గడువు తీరిన మందులు అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు హెచ్చరించారు. మండలంలోని తూర్పుగంగవరంలో మన గ్రోమోర్‌ సెంటర్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. ఎరువులు, పురుగుమందులు పరిశీలించారు. రైతులకు గడువుపై అవగాహన ఉండదని, అలాంటి వారిని మోసం చేసే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గడువుతీరిన మందుల వివరాలను ప్రత్యేక రికార్డులో నమోదు చేయాలన్నారు. సదరు శాంపిల్స్‌ను రీజినల్‌ కోడింగ్‌ సెంటర్‌ తిరుపతికి నాణ్యత ప్రమాణాల పరీక్షల కోసం పంపినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈఓ నాగరాజు ఉన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

● గడప గడపకు మన ప్రభుత్వంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు


లింగోజిపల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కంభం: అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తోందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఎల్‌.కోట సచివాలయం పరిధిలో గల లింగోజిపల్లి, సూరేపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. స్థానిక నాయకులు, మహిళలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అరటికాయలతో తయారు చేసిన భారీ గజమాలను క్రేన్‌ సహాయంతో ఎమ్మెల్యేకు వేసి సత్కరించారు. ప్రతి గడపకు తిరుగుతూ వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పేద ప్రజలకు సంక్షేమ పథకాలను ఇంటివద్దకు చేరవేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు నాయకుల చుట్టూ తిరిగే పరిస్థితులు ప్రస్తుతం ఎక్కడా లేవన్నారు. వలంటీర్లు వారికిచ్చిన 50 ఇళ్లలో అర్హులను గుర్తించి వారికి సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటివద్దకే సంక్షేమ పథకాలు చేరవేస్తున్నారన్నారు. మహిళలు, రైతులకు ప్రభుత్వం చేయూతనందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, ఎంపీడీఓ సయ్యద్‌ మస్తాన్‌వలి, ఏఎంసీ మాజీ చైర్మన్‌ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్‌ జాకీర్‌ హుస్సేన్‌, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, మహబూబ్‌ పీరా, రసూల్‌, వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్‌ కన్వీనర్‌ డిష్‌ మున్నా, ఎంపీటీసీలు ఆనంద్‌, రఫి, వైఎస్సార్‌ సీపీ నాయకులు జగన్‌, వెంకటరాజు, అంకమ్మ, రాజు, బిజ్జం శ్రీనివాసరెడ్డి, రత్నం, వెంకట సుబ్బయ్య, కోటయ్య, కొత్తపల్లి శ్రీను, అర్ధవీడు మాజీ ఎంపీపీ రవి కుమార్‌ యాదవ్‌, బత్తుల సూర్యప్రకాష్‌, కృష్ణ, హుస్సేన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత పీడీకి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ


వరలక్ష్మమ్మను పరామర్శిస్తున్న జంకె

పొదిలి: స్థానిక జూనియర్‌ కళాశాల ఆవరణలో గురువారం వేకువ జామున వాకింగ్‌కు వెళ్లిన విశ్రాంత ఫిజికల్‌ డైరెక్టర్‌ దోర్నాల వరలక్ష్మమ్మ పాముకాటుకు గురయ్యారు. తొలుత స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా అక్కడి వైద్యుల సిఫార్సు మేరకు ఉడుముల హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతున్న ఆమెను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌ సీపీ నేతలు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, కల్లం వెంకట సుబ్బారెడ్డి, రబ్బానీ తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమంలో శిద్దా జన్మదిన వేడుకలు


వృద్ధులకు అన్నదానం..

దర్శి: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పుట్టిన రోజు సందర్భంగా కురిచేడు రోడ్‌లోని షిరిడీ సాయిబాబా వృద్ధుల ఆశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు పండ్లు, మిఠాయిలు, అన్నదానం చేశారు. 50 కిలో బియ్యం ఆశ్రమానికి అందజేశారు. ఆఫీస్‌ మేనేజర్‌ మండాది సుబ్బారావు పాల్గొన్నారు.

పట్టు రైతులకు రాయితీలు

తాళ్లూరు (ముండ్లమూరు): పట్టు పురుగుల పెంపకం కోసం రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పట్టు పరిశ్రమ అధికారి పి.సుజయ్‌కుమార్‌ కోరారు. మండలంలోని నాగంబొట్లపాలెం రైతు భరోసా కేంద్రంలో గురువారం డాక్టర్‌ వైఎస్సార్‌ పట్టు బడి కార్యక్రమం నిర్వహించారు. సెరికల్చర్‌ ఫీల్డ్‌ అసిస్టెంట్‌ అంజిరెడ్డి, వీఏఏ శ్రీను, వీఎస్‌ఏ నాగరాజునాయక్‌, రైతులు పాల్గొన్నారు.

నా భూమి-నా దేశం ప్రారంభం

కురిచేడు: నా భూమి–నా దేశం కార్యక్రమం మండలంలోని పొట్లపాడు జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల వద్ద గురువారం ఈఓఆర్డీ ఆర్‌వీఎస్‌ ప్రసాదరావు ప్రారంభించారు. గ్రామస్తులు, అధికారులు, పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులు మట్టి పట్టుకుని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఏపీఓ నాగప్రసాదు, ఏపీఎం సైమన్‌, నాయకులు జ్యోతి అంకాలయ్య పాల్గొన్నారు.

దర్శి: నా భూమి –నా దేశం నేలతల్లికి నమస్కారం–వీరులకు వందనం ఆజాదీకా అమృత్‌ మహోత్సవ్‌ కార్యక్రమం మండలంలోని తూర్పు వీరాయపాలెం గ్రామ సచివాలయ పరిధిలో గురువారం జరిగింది. సచివాలయ పరిధిలో దున్న ఉన్నం వెంకటయ్య ఆర్మీలో 28 సంవత్సరాలు సుబేదార్‌గా సేవలందించారు. ఆయన్ను ఎంపీడీఓ కుసుమకుమారి సత్కరించారు. మొక్కలు నాటి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

దొనకొండ: మండలంలోని చందవరం, పోలేపల్లి, తెల్లబాడు గ్రామాల్లో ఆజాదిక అమృత మహోత్సవాలు గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. నా భూమి–నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం పల్లెల్లో విజయవంతం చేయడానికి చర్యలు చేపట్టినట్లు ఎంపీడీఓ వి.వసంతరావునాయక్‌ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మట్టిపై ప్రతిజ్ఞ చేశారు. జెండా అవిష్కరించారు. ఎంఈఓ ఎస్‌.సాంబశివరావు, సర్పంచ్‌లు వజ్రగిరి రాణి సాలోమన్‌, యద్దనపూడి జాన్‌ప్రకాష్‌, ఏపీఓ దేవయ్య, ఎంపీటీసీ జాన్‌ మార్క్‌ పాల్గొన్నారు.

పెద్దారవీడు: ఆజాద్‌ అమృత్‌ మహోత్సవంలో భాగంగా మండలంలో బద్వీడుచెర్లోపల్లె గ్రామంలో మా భూమి నాదేశం కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ ఎం.నాసరురెడ్డి, నా భూమి నాదేశం శిలఫలకం ప్రారంభించారు. జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్‌ ఆకుమళ్ల శ్రీనివాసరెడ్డి, ఏపీఓ సాంబశివయ్య, ఏపీఎం శ్రీనివాసులు, ఈఓఆర్డీ బాలకోటయ్య పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్‌: ఆజాదీకా అమృత్‌ మహోత్సవ్‌లో భాగంగా మండలంలోని గోగులదిన్నె, నాయుడుపల్లి, భూపతిపల్లి గ్రామాల్లో గురువారం మేరీ మత్తీ మేరీ దేశ్‌ కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీఓ సాయికుమార్‌ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. దేశ, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డీఎల్‌పీఓ నాగేశ్వరరావు, ఎంపీడీఓ నరసింహులు, ఎస్‌ఆర్‌ఈజీఎస్‌ పీఓ జీవరత్నం, నెహ్రూ యువకేంద్రం ప్రతినిధి సాయి సుబ్బారావు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని రాగసముద్రంలో నా భూమి–నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి సర్పంచ్‌ రమణారెడ్డి మట్టిపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్‌ సర్పంచ్‌ శాంతరావు, ఈఓఆర్డీ, పంచాయతీ సెక్రటరీ బట్టు శ్రీనివాసులు, మహేశ్వరరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

ముండ్లమూరు: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలని వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో గురువారం నాభూమి – నాదేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి ప్రతి పంచాయతీలో 75 మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. సచివాలయాల మండల కన్వీనర్‌ మేడికొండ జయంతి, ఎంపీడీఓ హనుమంతరావు, ఏపీఓ కొండయ్య పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని బెల్లంకొండవారిపాలెంలో గురువారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి సొంత నిధులతో రోడ్లకు మరమ్మతులు చేశారు. మాగుంట రాఘవరెడ్డి గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు రోడ్ల వెంబడి చిల్ల చెట్లు తొలగింపు, గోతులు పూడ్చడం వంటి పనులు చేయించారు. అభివృద్ధి పనులకు సహకరించినందుకు రాఘవరెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌ నారాయణరెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

దర్శి: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్మయి, కె.శ్రీనివాసులు, సురేఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం మాత్రలు పంపిణీ చేశారు. మండలంలోని చందలూరు జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆల్బెండాజోల్‌ మాత్రలు మింగించారు. వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు గోళ్లను చిన్నవిగా ఉంచుకోవాలని, వాటిని శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ దయమని, హెచ్‌ఈఓ అబ్యూసలెహ, ఏఎన్‌ఎంలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంథం గురుప్రసాద్‌ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: నులిపురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక మాచర్ల రోడ్డులోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్‌ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్‌ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ నులి పురుగులను తరిమికొట్టి ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. నులి పురుగులతో రక్త హీనత, కడుపు నొప్పి, విరేచనాలు, ఒక్కోసారి మూర్ఛ రావడం జరుగుతుందన్నారు. పిల్లలు, పెద్దలు అల్బెండజోల్‌ మాత్రలు వేసుకోవాలని కోరారు. ఎంపీడీవో వై.వి.నాగేశ్వర ప్రసాద్‌, ఎంఈవో పి.ఆంజనేయులు, వెంకటాద్రిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్‌ కోట నాయక్‌, హెచ్‌ఎంలు బయ్యమ్మ, దయాకర్‌ పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని అన్ని పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు గురువారం పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో అర్హత గల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈఓఆర్డీ కేజీఎస్‌ రాజు పాల్గొని విద్యార్థులతో డీవార్మింగ్‌ మాత్రలు మింగించారు.

గిద్దలూరు రూరల్‌: పట్టణంలోని అర్బన్‌ పీహెచ్‌సీ వైద్యాధికారి మహబూబ్‌ షరీఫ్‌ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్‌ బాలికల ఉన్నత పాఠశాల, విశ్వభారతి స్కూల్లోని విద్యార్థులకు నులిపురుగుల వ్యాధి నివారణ మందులు గురువారం పంపిణీ చేశారు.

ముండ్లమూరు: చిన్నారులు నులిపురుగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మారెళ్ల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌ తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ డీవార్మింగ్‌డే కార్యక్రమంలో గురువారం చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో 5808 మంది చిన్నారులకు మాత్రలే వేయాల్సి ఉండగా 5227 మందికి వేసినట్లు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆరోగ్య సిబ్బంది కేపీ రాజు, నాగేశ్వరరావు, ఎస్‌కేఎం ఎం సుభాని, హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు టీఎల్‌ఎం పంపిణీ


టీఎల్‌ఎం అందజేస్తున్న ఎంఈఓలు

మార్కాపురం టౌన్‌: స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపయోగపడే టీఎల్‌ఎం(టీచింగ్‌ లెర్నింగ్‌ మెటీరీయల్‌)ను ఎంఈఓలు రాందాస్‌ నాయక్‌, శ్రీనివాసులు గురువారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. టీఎల్‌ఎంను ఇంటి వద్ద జాగ్రత్తగా ఉపయోగించాలని, తద్వారా దివ్యాంగ చిన్నారుల మానసిక పరిస్థితి మెరుగు పడుతుందన్నారు. రోజూ పాఠశాలకు తీసుకురావాలని, పిజియోథెరపీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఈఆర్‌పీ లక్ష్మీదేవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

33 సర్వీసులపై కేసులు

కొమరోలు: మండలంలో విద్యుత్‌ చౌర్యానికి పాల్పడుతున్న 33 విద్యుత్‌ సర్వీసులపై కేసులు నమోదు చేసినట్లు విద్యుత్‌శాఖ డీఈఈ, ఈఈ టి.హైమావతి తెలిపారు. కొమరోలు విద్యుత్‌ శాఖ కార్యాలయంలో ఆమె గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ మండలంలోని 40 గ్రామాల్లో 34 బృందాలుగా ఏర్పడి 1312 సర్వీసులను తనిఖీ చేసినట్లు తెలిపారు. వీటిలో విద్యుత్‌ మీటర్లు లేకుండా 15 గృహాల్లో విద్యుత్‌ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. విద్యుత్‌ మీటరు ఉన్నా విద్యుత్‌ చౌర్యానికి పాల్పడుతున్న ఐదుగురిపై కేసులు నమోదు చేశామన్నారు. మీటరుపై అదనపు లోడు వినియోగిస్తున్న 13 మందిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వీరందరికి కలిపి 53 వేల రూపాయలు అపరాధ రుసుం విధించామన్నారు. విద్యుత్‌ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని, విద్యుత్‌ చౌర్యాన్ని అరికట్టడానికి గృహాల్లో, వ్యాపార సముదాయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిద్దలూరు, కంభం ఏడీఈలు శేషగిరిరావు, బాలంకయ్య, మార్కాపురం డివిజన్‌లో విద్యుత్‌ శాఖ ఏఈలు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ఉజ్వల భవిష్యత్‌

మార్కాపురం టౌన్‌: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని చదివితే ఉజ్వల భవిష్యత్‌ ఉంటుందని స్థానిక జెడ్పీ బాలుర హెచ్‌ఎం చంద్రశేఖరరెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. విద్య, వృత్తి పరంగా ఉండే అవకాశాలను పిల్లలకు తెలియజేస్తూ, వారికి ఏ రంగంపై ఆసక్తి ఉందో తెలుసుకుని ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. పేరెంట్స్‌ కమిటీ సభ్యులతోపాటు సీనియర్‌ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జీఎల్‌ రమేష్‌బాబు, వీరారెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రుణాలు నూరు శాతం రికవరీ చేయాలి

మార్కాపురం: స్వయం సహాయక సభ్యులు తీసుకున్న రుణాలను నూరు శాతం రికవరీ చేయాలని వైఎస్సార్‌ క్రాంతి పథం ఏరియా కోఆర్డినేటర్‌ సుధాకర్‌ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో వీవోఏలతో సమీక్ష నిర్వహించారు. రుణాలు పొందిన స్వయం సహాయక సభ్యులు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి జగనన్న తోడు పథకం ద్వారా వడ్డీ లేకుండా అందిస్తున్న రూ.10 వేల రుణాన్ని బ్యాంకు ద్వారా అందించాలని చెప్పారు. ప్రతి వీఏఓ తన పరిధిలో 5 యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నివేశన స్థలాలు పొందిన మహిళలు ఇళ్లు నిర్మించుకునేలా చూడాలని ఏపీఎం రమేష్‌బాబు కోరారు. సమావేశంలో సీసీలు మనోకుమారి, స్వామి పాల్గొన్నారు.

కాపు భవనానికి స్థలం కేటాయించాలి


ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాపు సంఘ నాయకులు

మార్కాపురం: డివిజన్‌ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో కాపు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కాపు సంఘ నాయకులు, పట్టణ వైఎస్సార్‌ సీపీ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, శాసనాల వీరబ్రహ్మం తదితరులు గురువారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి, మున్సిపల్‌ చైర్మన్‌ బాలమురళీకృష్ణకు వినతిపత్రాలు ఇచ్చారు. ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ప్రాంగణంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు మర్రి రమణ, ఆకుల గురవయ్య, నాగిశెట్టి, భాస్కర్‌, సుధీర్‌ తదితరులు పాల్గొన్నారు. కాగా కాపుల సంక్షేమంపై పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, రాష్ట్ర కాపు సంఘం చైర్మన్‌ అడపా శేషును తాడేపల్లిలో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.

జగనన్న ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యం


సమావేశంలో మాట్లాడుతున్న పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్‌: జగనన్న ప్రభుత్వంలోనే గ్రామ స్వరాజ్యం సాధించగలిగామని రాష్ట్ర పంచాయతీరాజ్‌, గ్రామీణాభివృద్ధిశాఖ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తోందన్నారు. ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా గౌరవం ఇవ్వాలని చెప్పారు. బాధ్యత వహించి ప్రతి ఒక్కరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. తొలుత మండలంలోని ఆదిమూర్తిపల్లె జలజీవన్‌ మిషన్‌ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలను ఆయన పరిశీలించారు. ఉయ్యాలవాడు, సంజీవరాయుడుపేట, ముండ్లపాడు గ్రామాల్లోని సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంజీవరాయుడుపేట ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ పనులను పరిశీలించారు. ముండ్లపాడులో గంజి భద్రయ్య జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల, పట్టణంలోని జిల్లా పరిషత్‌ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. కొంగలవీడు రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. నంద్యాల రోడ్డులోని జగనన్న కాలనీలోని హెల్త్‌ క్లీనిక్‌ సెంటర్‌ను పరిశీలించి అక్కడ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో నాగార్జునరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసిమెలసి పనిచేయాలన్నారు. పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆయనకు సర్పంచ్‌లు వినతిపత్రం అందజేశారు. ఆదిమూర్తిపల్లె, ఉయ్యాలవాడ గ్రామ పరిధిలోని వాగులో వాటర్‌షెడ్డు నిర్మాణానికి సహకరించాలని గ్రామ నాయకులు నాగార్జునరెడ్డికి వినతి పత్రం అందజేశారు. జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, డీఎల్‌డీఓ సాయికుమార్‌, ఎంపీపీ కడప లక్ష్మి, జెడ్పీటీసీ బుడత మధుసూదన్‌రావు, ఎంపీడీఓ హేమలత, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, మాజీ ఎంపీటీసీ కోటా నరసింహులు, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

13న రక్తదాన శిబిరం

గిద్దలూరు రూరల్‌: పట్టణంలోని రేడియో బావి సమీపం సత్యసాయి మందిరంలో ఈ నెల 13న రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు అనంతరామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం చేయదలచిన వారు సేవా మందిరంలో హాజరు కావాలని కోరారు.

విద్యార్థులను రోజూ పాఠశాలలకు పంపాలి

గిద్దలూరు రూరల్‌: విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని ప్రధానోపాధ్యాయుడు నాగభూషణ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని జిల్లా పరిత్‌ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్‌ పాఠశాలలకు దీటుగా నిర్వహిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు భారతి, అనిత, విద్యా కమిటీ చైర్మన్‌ బాలునాయక్‌ పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై అవగాహన

పొదిలి: స్థానిక వీరిశెట్టి జూనియర్‌ కళాశాలలో విద్యార్థులకు గురువారం ఓటర్ల నమోదుపై తహసీల్దార్‌ అశోక్‌కుమార్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. ఓటరు నమోదు, అభ్యంతరాలు, సవరణ, చిరునామా మార్పు కోసం బీఎల్‌ఓలను సంప్రదించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా నమోదు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ ఆర్‌ఐ కె.సుబ్బారావు, వీఆర్‌ఓ వి.సుబ్బారెడ్డి, కరస్పాండెంట్‌ నాగప్రసాద్‌, ప్రిన్సిపల్‌ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

మార్కాపురం రూరల్‌: స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీఓ నరసింహులు తెలిపారు. తొలుత 12.30 గంటల వరకు వాయిదా వేశారు. అయినప్పటికీ ఎంపీటీసీ సభ్యులు రాకపోవడంతో మరో రోజుకు వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ ప్రకటించారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ

త్రిపురాంతకం: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహార కిట్లు గురువారం లబ్ధిదారులకు అందించారు. మండలంలోని సోమేపల్లిలో తల్లులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్‌ గుమ్మ అంకమ్మ, ఆ శాఖ సిబ్బంది విశ్రాంతమ్మ, పుల్లమ్మ పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన అవసరం

మార్కాపురం టౌన్‌: పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన అవసరమని డీవైఈఓ చంద్రమౌళీశ్వర్‌ పేర్కొన్నారు. గురువారం స్థానిక జెడ్పీ పాఠశాలలో ఇన్‌స్పైర్‌ మానక్‌ డివిజన్‌ ఓరియంటేషన్‌ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ హిత జీవన శైలి వాల్‌ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డీవైఈఓ మాట్లాడుతూ.. సెప్టెంబర్‌ 9, 10వ తేదీల్లో న్యూఢిల్లీలో నిర్వహించనున్నట్లు జీ 20 సమ్మిట్‌కు భారత్‌ ఆతిథ్యం ఇస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి హైస్కూల్‌, కళాశాలలో వై 20, జీ 20 సమావేశాలు నిర్వహించాలన్నారు. మాక్‌ పార్లమెంట్‌లా నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన వారికి చివరి ఈవెంట్‌లో అవకాశం ఉంటుందన్నారు. ప్లాస్టిక్‌ బ్యాగులకు బదులుగా క్లాత్‌ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించాలని, ఇంటి నుంచి బయటకు వెళ్లేటపుడు సొంత వాటర్‌ బాటిల్‌ తీసుకెళ్లాలని, నీటి వృథాను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కోఆర్డినేటర్‌ సజీవరాజు, సైన్స్‌ అధికారి రమేష్‌, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, మండ్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌ సీజన్‌లో సాగు చేసే పంటలపై శిక్షణ

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లి, పి.వెంకటాపురం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్ర పరిధి రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులకు ఖరీఫ్‌ సీజన్‌లో సాగు చేసే పంటలపై జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో గురువారం శిక్షణ ఇచ్చారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఏ.శైలజరాణి, వి.శేషమ్మ మాట్లాడుతూ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటు ఆవశ్యకత, ఉపయోగాలు, సాగు చేసే పంటలను ఆశించే పురుగులు, తెగుళ్లు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఉద్యానవన అధికారి రమేష్‌ మాట్లాడుతూ మిరప పంట యాజమాన్య పద్ధతులు, ఉద్యాన శాఖలోని వివిధ పథకాల గురించి వివరించారు. వ్యవసాయాధికారి ఎస్‌.లక్ష్మీనారాయణ, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

16 నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

రాచర్ల: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ గురువారం తెలిపారు. 16వ తేదీ బుధవారం కాలువపల్లె, గంగంపల్లె, 17న అనుములపల్లె, 18న గౌతవరం, 19, 20, 21వ తేదీల్లో ఆకవీడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి వైఎస్సార్‌ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయ పొలాల పరిశీలన

ముండ్లమూరు: మండలం కేంద్రం ముండ్లమూరులో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన పంట పొలాలను గురువారం ప్రకృతి వ్యవసాయం రాష్ట్ర అధికారి కిరణ్మయి సందర్శించారు. ఈ సందర్భంగా కంది, వరి నారుమడిని పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సేంద్రియ కషాయాలు, ఎరువులు వాడటంతో నాణ్యమైన పంట దిగుబడి వస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన పంటకు మార్కెట్లో మంచి డిమాండ్‌ ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉషారాణి, ప్రభాకర్‌, శివనాగిరెడ్డి, యోగేశ్వరమ్మ, అనిత, అంజలి ఉన్నారు.

గోడ గడియారాలు అందజేత

కొనకనమిట్ల: స్థానిక తహసీల్దార్‌ కార్యాలయం, నాగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు సీసీకేఆర్‌ చిట్‌ఫండ్‌ ఆధ్వర్యంలో గురువారం గోడ గడియారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్‌ మేనేజర్లు సుధాకర్‌, శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్‌ ప్రసాదరావు, ఎంఈఓ డాంగే షరీఫ్‌, ఎంపీటీసీ కోండ్రు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌ తాతిరెడ్డి పేరారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

పొదిలి రూరల్‌: బాల్యంలో చిన్నారులను వెంటాడే ఆరోగ్య సమస్యలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఉప్పలపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి టి.సుష్మ సూచించారు. నేషనల్‌ డీవార్మింగ్‌ డే సందర్భంగా గురువారం ఉప్పలపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పిల్లలకు ఆల్బెండజోల్‌ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


పిల్లలకు అవగహన కల్పిస్తున్న డాక్టర్‌ సుష్మ